తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఘ్గం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
05 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 61
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## బడ్జెట్‌కు వ్యతిరేకంగా 8న ఆందోళన

- దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపు

**తరంగాలు న్యూఢిల్లీ**

ఇటీవల ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆగస్టు 8న దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని దళిత హక్కుల కోసం సమన్వయ కమిటీ పిలుపు ఇచ్చింది. ఈ మేరకు ఆదివారం దళిత హక్కుల కోసం సమన్వయ కమిటీ నేతలు మల్లేపల్లి లక్ష్మయ్య, ఎంపి రాధాకృష్ణన్, బి వెంకట్, వివిఎస్ నిర్మల్, దిరేంద్ర ఝూ, రామచంద్ర డోమ్, పల్లికల్, ఎన్ సాయి బాలాజీ, గుల్జార్ సింగ్ గోరియా, విక్రమ్ సింగ్, కమెల్ సింగ్, బీనా సంయుక్తంగ ప్రకటన విడుదల చేశారు. దళితులను ఈ బడ్జెట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ (ఎస్‌సిఎస్‌పి)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలని, ప్రైవేట్ రంగంలో దళితులకు రిజర్వేషన్లు

-మిగతా 2 లో

# రాతపూర్వకంగా నివేదిక ఇవ్వండి

- అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలి
- ప్రతి మూడు నెలలకు ప్రజావాణిపై ప్రణాళిక శాఖ సమీక్ష
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**తరంగాలు హైదరాబాద్**

ప్రజావాణి ద్వారా పరిష్కరించడానికి అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాల్లో ఏవైనా మార్పులు చేయాలని అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా

-మిగతా 2 లో

## అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి..



- న్యూయార్క్ విమానాశ్రయంలో తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం

2




## పెట్టుబడుల కోసం ప్రయత్నించండి

- సీఎం బృందానికి మాజీమంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు

**తరంగాలు--హైదరాబాద్**

పెట్టుబడుల ఆకర్షణ కోసం అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించేందుకు వెళ్ళిన ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కూడిన తెలంగాణ ప్రతినిధి బృందానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) శుభాకాంక్షలు తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. గడచిన పదేండ్ల తమ ప్రభుత్వ హయాంలో అనేక బహుళజాతి కంపెనీలు, ప్రపంచ దిగ్గజ సంస్థలను హైదరాబాద్‌కి తీసుకు రాగలిగామని పేర్కొన్నారు. ఆయా కంపెనీలకు తెలంగాణ రాష్ట్రంతో ప్రత్యేక

-మిగతా 2 లో



## ఉత్తర కొరియాకు రష్యా ఆపన్న హస్తం

- అవసరమైన సాయమందిస్తామన్న పుతిన్

**మాస్కో :**

భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతున్న ఉత్తర కొరియాకు మద్దతునందిస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హామీనిచ్చారు. గత నెల 27న రికార్డు స్థాయిలో వర్షపాతం కురిసిందని, ఫలితంగా లెక్కలేనంత మంది మరణించారని

-మిగతా 2 లో

# కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటమే కానీ అభివృద్ధి చేయలే..



- ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనుల జాప్యంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం
- వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు
- అందులో 135 మేమే గెలుస్తాం
- ముఖ్యమంత్రి మళ్ళీ రేవంత్ రెడ్డే..
- ఎలివేటెడ్ కారిడార్ పనుల పరిశీలన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి

**తరంగాలు-బోడుప్పల్**

ఆరేండ్ల నుంచి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో తీవ్రమైన జాప్యం జరుగుతుందని, వరంగల్, నల్లగొండ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. గత పాలకుల అలసత్వం కారణంగానే ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ పనులను స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ తానై నడిపిన మాజీ మంత్రి

-మిగతా 2 లో



## నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్

- కీలక అంశాలపై సిఎం సమీక్ష

**తరంగాలు-అమరావతి**

26 జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయం ఐదో బ్లాక్ మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాలులో ఉదయం పది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకుపలు కీలక అంశాలపై సమీక్షించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ కుంభకోణాల గురించి పెద్దయెత్తున వినతులు అందుతున్న

-మిగతా 2 లో

# 'స్వచ్ఛదనం..పచ్చదనం'లో పాల్గొనాలి

- ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు చేయాలి
- పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
- హుస్నాబాద్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



**తరంగాలు-హుస్నాబాద్,**

ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛదనం-పచ్చదనం'కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సం స్థల ప్రతినిధులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నా యకులతో కలిసి స్నేహితుల దినోత్సవంలో పాల్గొన్న అనంతరం పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ..ఈనెల 5

-మిగతా 2 లో

# బడ్జెట్‌కు వ్యతిరేకంగా 8న ఆందోళన

(మొదటి తరువాయి)

కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నీతి అయోగ్ సిఫార్సులు, దళిత జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపులు బడ్జెట్‌లో దాదాపు 16.2 శాతం ఉండాలని, కానీ 11 శాతం దాటలేదని తెలిపారు. అలాగే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు.

# అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి..

## - న్యూయార్క్ విమానాశ్రయంలో

## - తెలుగు ప్రజల నుంచి ఘనస్వాగతం

న్యూయార్క్ : తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది. న్యూయార్క్ ఎయిర్ పోర్టులో సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, శాలువాలు కప్పుతూ స్వాగతం పలికారు. అయితే.. అమెరికాతో పాటు దక్షిణ కొరియాలోనూ రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.

# ఉత్తర కొరియాకు రష్యా ఆపన్న హస్తం



(మొదటి తరువాయి)

ప్యాంగాంగ్ ఈ వారం ప్రకటించింది. చైనాకు సమీపాన గల ఉత్తర సరిహద్దు ప్రాంతంలో సంభవించిన వరదలతో ఇళ్ళు, పొలాలు నీటమునిగాయి.. వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం పట్ల పుతిన్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. అవసరమైన సాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఉత్తర కొరియాకు తక్షణమే మానవతా సాయం అందుతుందని పుతిన్ ప్రకటించారు. దానిపై కిమ్ స్పందిస్తూ, నిజమైన మిత్రుని పట్ల ప్రత్యేక భావోద్వేగతను ప్రకటించారు. ఆపన్న హస్తం అందించినందుకు పుతిన్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఇప్పటికే అమల్లో వున్న పథకాలు, ప్రణాళికలు పని చేస్తున్నాయని చెప్పారు. సమీప భవిష్యత్తుల్లో సాయం గనక అవసరమైతే తప్పనిసరిగా మాస్కోలోని విశ్వసనీయమైన మిత్రులనే అడుగుతానని చెప్పారు.

# పెట్టుబడుల కోసం ప్రయత్నించండి

(మొదటి తరువాయి)

అనుబంధం ఏర్పరిచామని తెలిపారు. తాము తెచ్చిన వ్యాపార వాణిజ్య విధానాలు, టీఎస్ ఐపాస్ వంటి అనుమతుల ప్రక్రియ వల్ల కంపెనీలు తమ విస్తరణ ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పారు. గడచిన పదేండ్లలో రాష్ట్రానికి రూ.నాలుగు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెచ్చి, 24 లక్షల మందికి ప్రయివేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం కూడా అలాంటి కంపెనీలతో మరోసారి చర్చలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. తమ పార్టీ రాజకీయాలకు అతీతంగా తెలంగాణకే తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.



# రాతపూర్వకంగా నివేదిక ఇవ్వండి

(మొదటి తరువాయి)

ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల ఆరా తీశారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులు భట్టికి వివరించారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉందనే అంశంపై ఆరా తీశారు. ఫిర్యాదుకు సంబంధించి మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామనీ, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరొక ఎస్ఎంఎస్ మొబైల్‌కు పంపిస్తామని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు ఆమె వెల్లడించారు. దీంతో డీప్యూటీ సీఎం రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందనీ, త్వరలో నిర్ణయం తీసుకుని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేర్వేరుగా, గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరుగుతుందనీ త్వరలోనే నిర్ణయం నిర్ణయం వెలువడుతుందని చెప్పారు. కొత్త పెన్షన్లను త్వరలో మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తే ప్రయోజనం లేదనీ, వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందనీ, దానికోసం అవసరమైతే ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ డెస్క్‌లను బలోపేతం చేస్తే సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన ఫిర్యాదులు తగ్గిపోతాయని అధికారులకు సూచించారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. బీహార్‌తో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పద్ధతులు ఆవలంభిస్తున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు విజయవంతంగా పూర్తి చేసిన కొన్ని కేసుల గురించి సమావేశంలో దివ్య దేవరాజన్ వివరించారు.

తన వ్యవసాయ భూమిలో విద్యుత్ వైర్లు వేలాడుతున్న విషయాన్ని మహబూబ్‌నగర్‌కు చెందిన రైతు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా స్థానిక విద్యుత్ అధికారులు రెండు రోజుల్లోనే పరిష్కరించడం.. దానికి ఆ రైతు ఆనందంగా స్పందిస్తూ అధికారులను అభినందిస్తూ లేఖ రాసిన విషయాన్ని సమావేశంలో వివరించారు. ప్రజావాణి విభాగంలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలనీ, మౌలిక సదుపాయాలు కల్పించాలని నోడల్ అధికారి కోరగా డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటమే కానీ అభివృద్ధి చేయలే..

(మొదటి తరువాయి)



కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటం, సెల్ఫీలు తీసుకోవడం తప్ప.. ఏనాడూ హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి సాధించలేదని విమర్శించారు. గతంలో ఈ ప్రాంత ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఎలివేటర్ కారిడార్ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అనేక సార్లు పార్లమెంటులో ప్రశ్నించారని గుర్తుచేశారు. ఈ మధ్య కాలంలో స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఫ్లై ఓవర్ సమస్యను వివరించామని తెలిపారు. నూతన టెండర్లతో పనులు చేసేందుకు అవకాశం ఇచ్చారని, అయితే వ్యయం రూ.200 నుంచి రూ.300 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మరో పది రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో 175 అసెంబ్లీ స్థానాలు అవుతాయని, అందులో 135 స్థానాలను మళ్లీ కాంగ్రెస్ కైవసం చేసుకొని అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డే మళ్ళీ సీఎం అవుతారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుడానికి కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే రూ.31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్.. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు కనీసం అసెంబ్లీకి రాలేదని, ఇదేనా కేసీఆర్ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు సభను పక్కదారి పట్టించాయని అన్నారు. త్వరలోనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజరు యాదవ్, ఫీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఐఏఎస్ అధికారి హరిచందన తదితరులు పాల్గొన్నారు

# 'స్వచ్ఛదనం..పచ్చదనం'లో పాల్గొనాలి



(మొదటి తరువాయి)

నుం చి 9 వరకు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరా రు. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో, నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో చెత్తాచెదా రం, పిచ్చిమొక్కలు, గడ్డిని తొలిగించి పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా రోజూవారీ కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా చేయాలన్నారు. ప్రభు త్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలల ఆవరణలో విధిగా నిత్యం పారిశు ధ్య పనులు చేపట్టాలని సం బంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించా రు. అందరి భాగస్వామ్యంతో వన మహోత్సవంలో భాగంగా ఖాళీ ప్రదేశాల్లో మొక్క లు నాటాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వల్లపు రాజు, చిత్తారి పద్మ, పున్న సది, ముత్యాల సంజీవరెడ్డి, కైలునాయక్ పాల్గొన్నారు.

# నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్



(మొదటి తరువాయి)

నేపథ్యంలో లెక్కలు తేల్చి బాధ్యులకు న్యాయం చేసేందుకు వీలుగా జిల్లాల వారీ ప్రత్యేక అధికారులను నియమించే అంశంపై సమీక్షలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. శాంతి భద్రతలు, రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులు, భూముల లభ్యత గురించి నివేదికలు కోరనునుట్లు సమాచారం. కీలకమైన ఈ సమావేశానికి సంబంధించి ప్రభుత్వం ఆదివారం షెడ్యూల్ వెల్లడించింది. సోమవారం ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. రెవెన్యూశాఖ మంత్రి అనగానిసత్య ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కలెక్లర్లనుద్దేశించి మాట్లాడతారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూలో తీసుకురానున్న మార్పులు, చట్టాల సవరణ, భూముల రీ సర్వే, భూ ఆక్రమణలు తదితర అంశాలపై ప్రసంగించనున్నారు. అనంతరం వివిధ శాఖలపై సమీక్షలు చేయనున్నారు. అధికారులు పలు అంశాలపై ప్రెజెంటేషన్లు ఇవ్వనున్నారు. లా అండ్ ఆర్డర్‌పై డిజిపి ద్వారకా తిరుమలరావు మాట్లాడనున్నారు. చివర్లో సిఎం చంద్రబాబు ముగింపు ప్రసంగం ఉంటుంది. ఓట్ ఆఫ్ థ్యాంక్స్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ప్రసంగంతో కాన్ఫరెన్స్ ముగియనుంది.

# కేరళ బాధితులకు సహాయాన్ని అందించి అండగా నిలవండి

-సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి

ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి మరణించిన 300 పైగా కుటుంబాలకు మరియు గాయాలపాలై వైద్యాన్నిఅందుకుంటున్నక్షతగాత్రులకు,నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ దేశంలో పర్యాటక ప్రాంతంగాఉన్నటువంటి కేరళను ప్రకృతి వైపరీత్యాలతో కురుస్తున్న అకాల వర్షం కారణంగా వయనాడ్ ప్రాంతంలోని ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేసిందన్నారు సుమారు 300 పైగా ప్రజలు ఇప్పటికే మరణించారని అనేకమంది గాయాలతో ప్రాణాలను కాపాడుకున్నారని అనేకమంది తమ ఇండ్లను కుటుంబాలను కోల్పోయి నిరాశ్రయులై ఉన్నారని వారందరికీ అండగా నిలవాల్సిన అవసరం ప్రస్తుత సమయంలో ఉందని వారిని ఆదుకునేందుకు



సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 4,5 తేదీల్లో విరాళాల సేకరణ నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు ప్రజలను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం తీవ్రంగాశ్రమిస్తుందన్నారు, కష్ట కాలంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే అనేకమంది సినీ నటులతో పాటు తమిళనాడు ప్రభుత్వం ముందుకొచ్చి విరాళాన్ని ప్రకటించిందని ప్రజలందరూ మానవతా దృక్పథంతో కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని తమకు వీలైన మేరకు ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు సిపిఎం పార్టీ సేకరించిన విరాళాలను జిల్లా రాష్ట్ర కమిటీల ద్వారా కేరళ బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గచంద్రమౌళి, సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డమాని వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, ఈర్ల రమేష్, మారబోయిన ముత్యాలు, వడ్లకొండ శంకరయ్య, బొడ్డు రాములు, వడ్డేమాన్ మధు, వేముల నాగరాజు, వరికుప్పల శంకరయ్య,వేముల అనిల్, వేముల నర్సింహ, వరికుప్పల బాబు,వేముల టెండూల్కర్, వేముల జ్యోతి బాబు,దయ్యాల నరసింహ,వనం యాదయ్య,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో వైష్ణవి ఫుడ్ ప్రాడక్ట్స్ వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో 25 వేల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా వైష్ణవి ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో 250 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు ప్రతి రైస్ మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలను నాటుతామని ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.. నేను నా మిర్యాలగూడ పర్యావరణ పరిరక్షణలో వారు కూడా భాగస్వాములు అవుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా వ్యాపార వాణిజ్య సంఘాల వారు, విద్యావంతులు మేధావులు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతూ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రకృతి వనంగా తీర్చి దిద్దాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జై శ్రీ వాసవి మాత అమృత హస్తం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ బస్టాండ్ లో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పూర్వ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ పిఆర్ఓ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ రాయపూడి భవాని, రీజియన్ 8 రీజియన్ చైర్ పర్సన్స్ ఆర్ సి సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ వీరవెల్లి పద్మావతి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తిరునగరు పద్మావతి, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ కొండూరు ఇందిరా, వాసవి క్లబ్ వనిత కుసుమాంబ సెక్రటరీ కే సి జి ఎఫ్ వీరవెల్లి శ్రీదేవి, ట్రెజరర్ కే సి జి ఎఫ్ జైని సుస్మిత, మరియు క్లబ్ సభ్యులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అన్నప్రసాద దాతలు గోళ్ళ లక్ష్మమ్మ పురుషోత్తం జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు గోళ్ళ విజయ రామ్ శేఖర్, కుక్కడపు భారతి జ్ఞాపకార్థం భర్త రామ్మూర్తి, కుటుంబ సభ్యులు, చిల్లంచర్ల నిర్మల శ్రీనివాస్, గుంటూరు పద్మజ భాస్కర్, ఏచూరి శోభ శ్రీనివాస్ కి మా ప్రత్యేక కృతజ్ఞతలు వాసవి క్లబ్ వనిత మరియు వనిత కుసుమాంబ.

## భద్రత లేని సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా టి ఎస్ సి పి ఎస్ ఈ యు చేయూత

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఇటీవల గుండెపోటుతో మరణించిన రిటైర్డ్ సిపిఎస్ ఒకేషనల్ టీచర్ ఎద్దు ఉపేంద్రం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక ఎన్ వి ఆర్ గార్డెన్, మిర్యాలగూడ లో అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానం రద్దు అశం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నూతన పెన్షన్ విధానం వల్ల రిటైర్మెంట్ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పాత పెన్షన్ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రఅధ్యక్షులు స్థితప్రజ్ఞ, నూతన పెన్షన్ పథకం అమలు చేసిన 1 సెప్టెంబర్ 2004 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ఉద్యోగ , ఉపాధ్యాయులు మరణించడం జరిగింది,ఉద్యోగుల పైన ఆధారపడ్డ చాలా కుటుంబాలు రోడ్డున పడ్డారనీ తెలియజేశారు. సి పి ఎస్ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల తీవ్రమైన వత్తిడి కి లోనవుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. 317 బాధితుల సమస్యలకు పరిష్కారం చూపి, దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న 30 వేల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి ఉద్యోగుల గుండెల్లో నిలిచిన ముఖ్యమంత్రి సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 3 లక్షల ఉద్యోగ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. టి పి సి సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వరంగల్ బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ లలో మా పార్టీ ఏ విధంగా ఎన్ పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించినదో అదే మాదిరి తెలంగాణ లో కూడా నూతన పెన్షన్ స్కీం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను తిరిగి ప్రవేశ పెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలో సి.పి.ఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ పునరుద్ధరణ శుభవార్త వింటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్, ఉపాధ్యక్షులు సురెందర్ సింగ్ ఠాగూర్, జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు, విజయ్, పంకజ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొరివి కృష్ణ ఫారూఖ్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో అరూరు గ్రామానికి చెందిన బండారు భూపాల్ రెడ్డి ఆకస్మికంగా మరణించినందున వారి కుటుంబ సభ్యులకు కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది,పిల్లల పై చదువులకు కూడా సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్ సంతోష్ అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ ఓబీసీ మండల అధ్యక్షుడు కనకచారి ఆరూరు మాజీ సర్పంచ్లు జింకల దానయ్య చమ్మయా లు ఆవుల స్వామి బండారు చిన్న నరసింహారెడ్డి మహిపాల్ రెడ్డి మచ్చ సహకార సంఘం మండల అధ్యక్షుడు బండి రవికుమార్ ఆవుల అంజయ్య కసురబోయిన నరసింహ ఎలిమినేటి సంతోష్ కుమార్ కోయగూర మధు మీసాల మత్స్యగిరి గడ్డల నరసింహ ఆనందు ఎలిమినేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేసిన సాయిగూడెం వాసులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని మర్యాద పూర్వకంగా కలిసి సాయిగూడెం గ్రామం యొక్క సమస్యలైన గ్రామ పంచాయతీ ఏర్పాటు మరియు నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు గురించి ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నల్లమాస కృష్ణ, భైరీ మహేందర్, గంగదారి ఉపేందర్, సంఘి స్వామి, ముద్దెపాక రత్నాకర్, చింతకింది శ్రీధర్, కుండె గణేష్ పాల్గొనడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం లక్ష్మీదేవి కాలువ మరియు కంచనపల్లి గ్రామాలకి చెందిన నల్లమదా దేవయ్యకి 34,000/- రూపాయలు , జి రాములుకి 43,000/- రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ లక్ష్మీదేవి కాల్వ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందచేసారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సన్మానించిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని సన్మానించిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య. అంసెబ్లీ సమావేశాల సమయంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ కి 50 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు ఇవి కాక ఇంకా 100 కోట్లను పరిషత్ కి ఇవ్వాలంటు ఉమ్మడి తెలంగాణ జిల్లాలలో ప్రతి జిల్లాలలో బ్రాహ్మణ భవనం నిర్మించాలంటు మరియు దేవాలయాలను అభివృద్ధి చేస్తు అర్చకులకు సకాలంలో జీతభత్యాలు ఇస్తు వారికి కూడా ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉండాలంటు కోరిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యని సన్మాంచిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు. సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము ఇక ముందు కూడా బ్రాహ్మణ శ్రేయస్సు కోసం మీరు ముందుండాలని శాసన సభ్యుడిని కొనియాడినారు.క్రమశిక్షణ కమిటీ చేర్మేన్ నమిలికొండ కిరణ్ కుమార్ పరిషత్ కి త్వరితగతిన కమిటీని నియమించాలని శాసన సభ్యులను కోరినారు. ఆలేర్ మాజీ సర్పంచ్ బ్రాహ్మణబందు మోహన్ రావు మొదటి నుండి మా ఆలేర్ శాసనసభ్యులు బ్రాహ్మణపక్షపాతి అని కోనియాడారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము, క్రమశిక్షణ కమిటీ చేర్మేన్ నమిలికొండ కిరణ్, ఆలేరు మాజీ సర్పంచ్ మోహన్ రావు , హుజురాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యధర్శి గ్రేటర్ వరంగల్ కోషాధికారి విష్ణుదాసు వంశీధర్ రావు మరియు శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేయడం జరిగింది.చెక్కులు అందుకున్న వారు (1)పబ్బతి అండమ్మ భర్త పెంటయ్య - 60,000/-లు (2)ఎల్లబోయిన లింగయ్య తండ్రి అగయ్య- 60,000/-లు (3)నంగునూరి రమేష్ తండ్రి సోమనాథ్ - 60,000/-లు (4)చిత్తర్ల చంద్రకళ భర్త రామస్వామి -22,000/-లు (5)కోల లక్ష్మయ్య తండ్రి నారాయణ - 10,500/-లకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్,బీసీ సెల్ పట్టణ అద్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు చిత్తర్ల అనిల్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,ఎన్ఎస్యూఐ పట్టణ అద్యక్షులు లోడి మహేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

**-టీజేయూ జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబా డిమాండ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి.షానుర్ బాబా మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి జిల్లాలో పూర్తి స్థాయిలో పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే ఆయా శాసనసభ్యులు, ప్రభుత్వ అధికారులు, సమస్యను తక్షణమే స్పందించి, నివాసయోగ్యకరమైన స్థలాలను కేటాయించి పట్టాలను పంపిణి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోయే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని జర్నలిస్టులకు కూడా మొదటి విడతలో వర్తింప చేసే విధంగా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.ఖాజా ఫసి యుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిన మత్యాస్,జిల్లా కార్యవర్గ సభ్యులకు గట్టికొప్పుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తాం






**-రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ**
**-కాకటీయుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం**
**-రాష్ట్ర ముఖ్యమంత్రి చే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు**
**-నగర మేయర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డీఎఫ్ఓ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఖిలా వరంగల్ ప్రాంతంలో పరిశీలన**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని అందుకు ప్రణాళికలు రచించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంత్రి కొండ సురేఖ ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్లోని రాతి కోట ఉత్తర ద్వారం, ఏకాశీల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి, అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు.వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతికపరంగాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగర్తల చెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు.ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ను మంత్రి సూచించారు.పురాతన కట్టడాలు చెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకనూ మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు.ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకటియుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని, అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.వన మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు.అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్ , ఎన్పిడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్మిరి కన్నయ్యకి ఆపరేషన్ చెయ్యడానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్

**-నిరుపేదలకు అండగా నిలుస్తున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కొమ్మిరి కన్నయ్యకి కాలు విరిగి పోయింది ఆపరేషన్ చెయ్యడానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం వేడుకలు

**-ఘనంగా1988 - 1989పదవ తరగతి బ్యాచ్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం 1988 - 89 సంవత్సరంలో చదివిన పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కందటి అనంతరెడ్డి,సాక్షి దినపత్రిక మోత్కూర్ ఆర్సీ ఇంచార్జీ ఎలిమినేటి జహంగీర్,కాంగ్రెసు నాయకుడు పైళ్ల గోపాల్ రెడ్డి, పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ ఏం ఏ మతిన్,నమస్తే తెలంగాణ విలేకరి ఎలిమినేటి నగేష్, ఐకేపీ సీసీ ప్రజాపక్షం విలేకరి లోడి భాస్కర్ గౌడ్,ప్రజా గాయకుడు కారుపాటి యాదగిరి,ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులు వనం నరసింహ, పంజాల మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

**-అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న దుకాణం పై దాడి చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం**
అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న దుకాణంపై దాడి చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఘటన వలిగొండ పట్టణ కేంద్రంలో జరిగింది.పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ పట్టణ కేంద్రంలో విశ్వసనీయ సమాచారం మేరకు బస్టాండ్ ఆవరణలో గులాం సైదానిన వ్యక్తి గుట్కా ప్యాకెట్లు ఇస్తున్నాడు అన్న సమాచారంతో అక్కడికి పోలీసులు వెళ్లి చూడగా భారీ మొత్తంలో గుట్కాప్యాకెట్లు లభ్యమయ్యాయి. అదుపులోకి తీసుకొని అతన్ని విచారించగా అక్రమంగా గుట్కా ప్యాకెట్లు విక్రయించి ఆదాయాన్ని ఆశిస్తున్నట్లు తెలిపారు. నిందితుడి వివరాలు నమోదు చేసుకుని కేసుపై దర్యాప్తు జరుపుతున్నట్లు వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.



# నీటి విడుదలతో రైతుల సంబురాలు





-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ నియోజకవర్గంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ అర్ మరియు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో. వజీరాబాధ్ కెనాల్ మరియు ముల్కల్ కాల్వ కెనాల్ లను ఓపెన్ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రైతులు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం రుణ మాఫీ చేసిన సందర్భంగా రైతులు సంబురాల్లో ఉన్న సమయంలోనే ఇలా ఆ భగవంతుడు కూడా కరుణించి రైతులకు సకాలంలో నీటిని అందించడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ ఈ ప్రభుత్వం ఎల్లపుడూ రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఏఈఈగా భానుచందర్



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన దివంగత మాధ వెంకటేష్ గౌడ్,వసంత దంపతుల కుమారుడు భానుచందర్ ఇటీవల విడుదలైన ఏ ఈ ఈ పరీక్ష ఫలితాల్లో సివిల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్ సాధించాడు. 10వ ర్యాంక్ సాధించి జిహెచ్ఎంసి లో ఏ ఈ ఈ గా ఉద్యోగం పొందడంతో పులిగిల్ల గ్రామ ప్రజలుపలువురు ప్రజాప్రతినిధులు ఇంత గొప్ప విజయాన్ని సాధించిన మా పులిగిల్ల పులిబిడ్డ భానుచందర్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నేటి ప్రజావాణి రద్దు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం (5.8.2024 తేదీన) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## ఐదుప్రభుత్వ ఉద్యోగాలతో సత్తా చాటిన జిల్లా వాసి



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బోదాసు శ్రీను, సునీతా ప్రథమ పుత్రుడు హరి ప్రకాశ్, మొన్న వెలువడిన ఎఇఇ ఫలితాలలో మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. అలాగేఇఎ, కానిస్టేబుల్, టీపీబీఓ (టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్ సిర్)గ్రూప్-4 వంటి ఉద్యోగాల్లోనూ ఎంపికయ్యాడు, హరి ప్రకాష్ ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేసారు

## 57 డివిజన్ కార్పొరేటర్ ముస్తఫాను ఓదార్చిన మంత్రి పొంగులేటి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు 57 వ డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా తండ్రి ఘని అనారోగ్యంతో ఆదివారం ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందగా.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముస్తఫా ను ఓదార్చారు. హాస్పిటల్ కు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్తఫా,సతీమణి, కార్పొరేటర్ రఫీదా బేగం కు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మియా భాయ్, యువజన నాయకులు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికైన చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి



తరంగాలు/నడికూడ:

రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ కు గత నెలలో జరిగిన ఈవెంట్స్ లలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ పాఠశాలకు నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న గూడూరు అయాన్ కుమార్ ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా అయాన్ కుమార్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, మండల విద్యాశాఖ అధికారిని రమాదేవి, మండల నోడల్ ఆఫీసర్ హనుమంతరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కందికట్ల రమ, విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు

-తొర్రూరు పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్

-రాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్ పై నిఘా



తరంగాలు/తొర్రూరు


మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్)ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణ కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అంతే కాకుండా మైనర్ డ్రైవింగ్,రాష్ డ్రైవింగ్ పై నిఘా పెట్టడం జరిగింది. ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కలిపించాలి అని అధికారులకు సూచించరు. తాగి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడివేసినవారు అవుతారని ఎస్సై అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అని తల్లిదండ్రులు తమ పిల్లలపైన నిఘా ఉంచాలని అన్నారు. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా ఉండడంవల్ల చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ సూచించారు.

# రూ.2.94కోట్ల గంజాయి పట్టివేత

-శంషాబాద్ పెద్ద గోల్కొండ పరిధిలో 800 కేజీల గంజాయి పట్టివేత

-ఒడిస్సా నుండి మహారాష్ట్ర(వయ)తెలంగాణ సప్లై.

-సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు వెల్లడి.



తరంగాలు /హైదరాబాద్

హైదరాబాద్ లో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టీమ్) పోలీసులు ఈ గంజాయిని గుర్తించారు. దాదాపు 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్వోటీ,శంషాబాద్ పోలీసులు కలిసి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 2.94 కోట్ల విలువ ఉంటుందని పోలీసులు చెప్పారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఓ వాహనం ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా వెళ్తున్నట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు. ఈ స్థాయిలో గంజాయి తరలిస్తూ పట్టుబడటం ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. డీసీఎం డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి, హెూల్లప్ప,సప్లయర్ సునీల్ ఖోస్లా,జాగ సునాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దందాకు మూలకారకులైన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. అరకుకు చెందిన వ్యక్తి గంజాయి సరఫరాదారుగా ఉన్నాడని, అతని పేరు రాము అని తెలిపారు. అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇతను చాలా పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటాడని పోలీసులు తెలిపారు. కమీషన్ ఎజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశాకి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాము అనే వ్యక్తి గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ కూడా పరారీలో ఉన్నాడు.

### గంజాయి సరఫరాకు 2 లక్షలు

'ఇలా గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసినందుకు ప్రతిసారి రూ. 2 లక్షలు రూపాయలు తీసుకుంటారు. నిందితులు అంతా కలిసి ఎంతకాలంగా గంజాయి సప్లై చేస్తున్నారో విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీస్ నిఘా తప్పించుకోవడానికి కంటైనర్ ముందు నిందితులు కార్ లో ఎస్కార్ట్ గా వచ్చారు. కంటైనర్ కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండి ఎక్కడైనా పోలీసుల తనిఖీలు ఉంటే అప్రమత్తం చేస్తారు. పోలీసుల నిఘానుండే తప్పించుకోవడానికి టోల్గేట్ వద్దకు కంటైనర్ రాంగానే వాహనం నంబర్ ప్లేట్ మారుస్తారు. నిందితులపై అనుమానంతో 15 నుండి 25 రోజులు వరకు ఈ కేసు పై వర్కౌట్ చేసాం. నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి పటాన్చెరువు వద్ద మరొక వెహికల్ లో గంజాయిని మారుస్తారు. మార్చిన ఆ వెహికల్ లో గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్తారు. విట్టల్ రెడ్డి పరవాడ సెజ్ లో సాల్వెంట్ డ్రమ్ములను కంటైనర్ లోడ్ చేసుకున్నాడు. కంటైనర్ ముందు భాగంలో సాల్వెంట్ డ్రమ్స్ పెట్టి వెనకాల భాగంలో గంజాయి ఉంచారు. కెమికల్స్ డ్రమ్ములను కూడా జివిస్టి వేబిలు లేకుండా తరలిస్తున్నారు. ఆ కెమికల్ సాల్వెంట్స్ ఏంటి అన్న అంశంపై కూడా విచారణ చేస్తాం. మొత్తం ఏడుగురు నిందితులు గంజాయి సప్లై లో భాగంగా ఉన్నారు..ఇందులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసాం. మిగతా ముగ్గురు నిందితులను పరారీలో ఉన్నారు..వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటాం" అని పోలీసులు అన్నారు...

## యాదగిరిగుట్టలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తరంగాలు, ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఆదివారం రోజున వారి నివాసం యాదగిరిగుట్టలో ఆలేరు పట్టణానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనగామ ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్, ఆలేర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, ఎక్స్ ఎంపీపీ గంధ మల్ల అశోక్, గుత్తా శమంతా రెడ్డి, ద్వారపు శంకర్,ముదిగొండ శ్రీకాంత్,పోరల సతీష్, ఆలేటి అనిల్, అంగడి ఆంజనేయులు, కూల్ల నర్సింలు, జట్ట సిద్దులు, వడ్డేపల్లి శ్రీనివాస్, వట్టపల్లి వినయ్, నరేష్, మన్నం సంతోష్, సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ గా నూనె సుదర్శన్





తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం మాస్టర్ మోటివేటర్, సైకాలజిస్ట్,లైఫ్ కోచ్ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ విద్యార్థులకు, యువతకి ఆగస్టు1,2,3 వ తేదీల్లో ఉచిత మోటివేషన్ తరగతులు, హరిహర కళాభవన్ హైదరాబాద్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రామకృష్ణ మఠంస్వామీజీ బోధమయానంద స్వామీజీ, సినీ నటుడు,డాక్టర్. మురళీ మోహన్ చేతుల మీదుగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ను ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ గా ప్రమోట్ చేయడం జరిగింది. సినీ నటులు అంతేగా, అంతేగా,ఫేమ్ కే వి ప్రదీప్, గంపా నాగేశ్వరరావు మెడలో కాలర్ వేసి, నియామక పత్రం అందజేసి (నల్లగొండ, మహబూబ్ నగర్, నిజామాబాద్ & ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు) ప్రెసిడెంట్ గా నూనె సుదర్శన్ ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా రీజినల్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, మాట్లాడుతూ, గంపానాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యువతకు 27 సం.లుగా ఎంతో జ్ఞానాన్ని అందిస్తుంది.నేను దాదాపు 30 ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత ప్రేరణ తరగతులు నిర్వహించాను. ఇకముందు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను మోటివేట్ చేస్తూ, గైడ్ చేస్తూ, వాళ్లను ఉన్నత లక్ష్యాల వైపు పరిగెత్తే విధంగా ప్రేరణ కలిగిస్తానని తెలియజేయడం జరిగింది. ఒక ఉపాధ్యాయుడిగా ప్రభుత్వ పాఠశాలల కోసం తపన పడే గంప నాగేశ్వరరావు అడుగు జాడల్లో నడవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.వి. పట్టాభిరామ్,ఐఏఎస్ బాలలత, రామ్ జలదుర్గం, పాల్గొని మాట్లాడడం జరిగింది.

## గుండాల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

**-యస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు త్యాగ ధనులైన ఉద్యమకారులకు అంకితం**

**-ఎమ్మార్పియస్ యం యస్ పీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ**



యాదాద్రి భువనగిరి జిల్లా తరంగాలు

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఆదివారం యస్సీ వర్గీకరణకు చట్ట బద్దత సాధనే జీవిత లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్మించి సుప్రీం కోర్టు ద్వారా యస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేలా ఉద్యమాన్ని నడిపిన ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం గుండాల ఎమ్మార్పీయస్, యం యస్ పీ మండల ఇంచార్జీ గోపాల్ దాస్ యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు రాజ్యాంగ ఫలాలు యస్సీలలోని 59 ఉప కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారంగా ఎ బి సి డి ల వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలుగు నేల మీద నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో మొదలైన ఈ మాదిగ దండోరా ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి గత మూడు దశాబ్దాలుగా అలుపేరగని పోరాటం సాగిస్తే చివరికి యస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇవ్వటం హర్షనీయమని తెలిపారు .యస్సీ వర్గీకరణ సాధనకై గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో విరోచిత పోరాటాలు,ధర్నాలు రాస్తారోకోలు, నిరాహార దీక్షలు పాదయాత్రలు,సైకిల్ యాత్రలు, బహిరంగ సభలు, అనేక మిలిటెంట్ పోరాటాలు చేసి పోలీసుల చేతిలో లాఠీచార్జీలకు గురై జైలు జీవితాలు గడిపి నిద్రలేని రాత్రులతో కోర్టు కేసులతో అనేకమంది త్యాగాలు చేశారని, ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని ఎంతో మంది తమ విలువైన జీవిత సమయాన్ని త్యాగం చేశారని తెలిపారు. వారందరి త్యాగంతోనే మూడు దశాబ్దాల ఉద్యమం నిరంతరం కొనసాగిందని తెలిపారు. అంతిమంగా ధర్మం న్యాయం గెలిచిందని. ఈ విజయాన్ని ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు త్యాగధనులైన ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు ముందు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ కార్యదర్శితో కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారని అందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం అసెంబ్లీ సమావేశంలోని యస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అందుకు తమ ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లలో కూడా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారతదేశంలోని మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యస్సీ వర్గీకరణకు ఇన్నేళ్ల పోరాటానికి మద్దతు పలికిన అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు వర్గీకరణ అమలుకు తమ వంతు సామాజిక బాధ్యతగా అన్ని విధాలు అండదండలు అందజేసిన సబ్బండ వర్గాల ప్రజలకు, వర్గీకరణకు కృషి చేసిన మాదిగ మంత్రులకు,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్, యం యస్ పీ మండల ఇంచార్జీ గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సీనియర్ నాయకులు కూనగళ్ల మల్లేష్ మాదిగ, బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ,సీనియర్ నాయకులు గూడెపు వెంకటయ్య మాదిగ, వి హెచ్ పి యస్ నాయకులు ఆల్వాల వెంకన్న మాదిగ, గోపాల్ దాస్ కళ్యాణ్ మాదిగ, అన్నెపర్తి రాములు మాదిగ, పల్లెర్ల యాదయ్య మాదిగ, అన్నెపర్తి సైదులు మాదిగ, అన్నెపర్తి యాదయ్య మాదిగ, గూడెపు నర్సయ్య మాదిగ, గోపాల్ దాస్ రాములు, గోపాల్ దాస్ పరుశరాములు మాదిగ, పారుపల్లి యాదయ్య మాదిగ, దేవానబోయిన సోమనర్సయ్య యాదవ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్**

**-అన్ని వర్గాలకు పెద్దపిట్ట వేసిందని కితాబు**



శంషాబాద్ తరంగాలు

రైతన్నల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్ అని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ సర్కార్ ప్రోత్సహిస్తుందని, రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. వీధి వ్యాపారులు మొదలు రైతులు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వ్యవసాయ రంగానికి రూ.72 వేల 659 కోట్లు కేటాయించడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగు, తాగునీటికి, విద్య , వైద్యం కాకుండా సబ్బండ వర్గాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రూ.2.91లక్షల కోట్ల అంచనాతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో 33వేల కోట్లను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి పంచాయితీకి పంచాయితీ భవనం, బీటీ రోడ్లను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకతీతంగా అమలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

## పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



తరంగాలు/ పాలేరు ఆర్సి

సోమవారం రోజున కూసుమంచి మండల ఎంపిటిసి మాదాసు ఉపేందర్ పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా వారికి పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినది.కావున తాజా,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు కూసుమంచి మండల ఎంపిటిసి మాదాసు ఉపేందర్ అభిమానులు అందరూ విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగినది. సన్మాన కార్యక్రమం ఆహ్వాన కమిటీ :- కూసుమంచి మండల ఎంపిటిసి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొనగలరని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# కబ్జాదారులను బొక్కలో వేయండి

**-రైతుల భూములను ఆక్రమించుకునే వారిని వదలొద్దు**

**-ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకొండి**

**-గంజాయి విక్రయాలపైనా ఉక్కు పాదం మోపండి**

**-సీపీ సునీల్ దత్ కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : కూసుమంచి రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని... వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపాలి గంజాయి వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీన్ని అంతమొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ ఠాణాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఖచ్చితంగా అమలవ్వాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# మంద కృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం

-రిజర్వేషన్ల నాణానికి ఒకవైపు అంబేద్కర్ అయితే మరోవైపు మందకృష్ణ మాదిగ
-ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు దేశ ప్రజలకు న్యాయవ్యవస్థ పై మరింత నమ్మకన్ని పెంచింది
-నల్ల చంద్ర స్వామి మాదిగ.



**యాదాద్రి భువనగిరి జిల్లా తరంగాలు/**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ఆదివారం రోజున ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా దేశంలో జరుగుతున్న పోరాటానికి సుప్రీంకోర్టు న్యాయమైన ముగింపునిచ్చిందని కూరెళ్ళ గ్రామంలోఫ జరిగిన దండోరా జెండా ఆవిష్కరణ, విజయోత్సవ ర్యాలీ, మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమంలో పలువురు నాయకులు అన్నారు. ఆగస్టు 1న వర్గీకరణ అమలు జరపాలని రాష్ట్రాలకు అధికారాన్నిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపద్యంలో కూరెళ్ళ గ్రామంలోని మాదిగ కాలనీ వద్ద ఎమ్మార్పీయస్ జెండా ఆవిష్కరణ చేసుకొని అక్కడ నుండి కూరెళ్ళ ప్రధాన కూడలిలో గల మహనీయ అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగ మరియు అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలతో టపాసులను పేల్చి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ దండోరా ఉద్యమం 30 ఏండ్ల కల వర్గీకరణ అని, వర్గీకరణ లేక విద్య ,ఉద్యోగ రంగాలలో మాదిగలు మరియు ఉప కులాలకు ఇప్పటివరకు తీవ్ర అన్యాయం జరిగిందని సుప్రీంకోర్టు తీర్పుతో అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ల ఫలాలకు సార్ధకత దక్కుతుందని దీంతో ఎస్సీ జాబితాలోని అన్ని కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అందుతాయని అన్నారు. అఖిల పక్ష సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగన్న నాయకత్వంలో మాదిగ జాతి అలుపెరగని పోరాటం చేసిందని, దీనికి సమాజంలోని అన్ని అఖిల పక్ష సంఘాల, ప్రజాసంఘాల మద్దతు ఉన్నదని అన్నారు. తక్షణమే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం మాదిగలకు మరియు ఉపకులాలకు రావలసిన రిజర్వేషన్ల శాతాన్ని కేటాయించి వర్గీకరణ అమలు చేయాలని ఇప్పటివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లలో రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని దానికోసం అవసరమైతే ఆర్డినెన్సు తీసుకురావాలని రేవంత్ రెడ్డిని కోరారు. తెలుగు రాష్ట్రాలలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా వర్గీకరణ అమలు జరపాలని ప్రభుత్వాలను కోరారు. మందకృష్ణ మాదిగ కేవలం మాదిగలకే పరిమితం కాదని ఆయన అట్టడుగు వర్గాల అందరి నాయకుడని, పేదవర్గాలకు పెద్దదిక్కు కృష్ణ మాదిగనే అని అన్నారు. ఈ ర్యాలీ, పాలభిషేకం, జెండా ఆవిష్కరణలో సీనియర్ నాయకులు తుమ్మల గూడెం యాదయ్య మాదిగ, ఉప్పల నర్సింహ్మా మాదిగ,అఖిల పక్ష నాయకులు ఉప్పల ముత్యాలు, వేముల భిక్షం,బి సత్యనారయణ, సుదగాని శ్రీహరి,మరుపాక వెంకటేష్, ఎమ్మార్పీయస్ నాయకులు జోగు సాయిలు మాదిగ,కూరెళ్ళ కుమార్ మాదిగ, కూరెళ్ళ రవి మాదిగ,సురేష్ మాదిగ, నార్కట్ పల్లి యాదయ్య మాదిగ,పద్మ మాదిగ,గీత మాదిగ, అండాలు మాదిగ లతో పాటు మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నివాళులర్పించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్



**తరంగాలు/నడికూడ:**
పరకాల నియోజకవర్గం నడికూడ మండలం కౌకొండ వాస్తవ్యులు ఓబీసీ మోర్చా మండల నాయకులు తోట రాజయ్య అమ్మ ఆదివారం రోజున స్వర్గస్తులు అయినారని విషయం తెలుసుకొని భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి రాజయ్య కుటుంబానికి సానుభూతి తెలియజేసిన. పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్, ఎంఎల్ఏ బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దండు సురేష్, బీజేవైఎం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుకల దివాకర్, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ మేకల రాజా వీరు, తాళ్లపల్లి హరికృష్ణ, వరికోల్ గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జ్ రమేష్, గోల్కొండ రాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 18 మందికి ఇళ్ల పట్టాలు అందజేత



**తరంగాలు / పాలేరు ఆర్సి :-**
రూరల్ మండలంలోని పోలేపల్లి లో చాలా ఏళ్ళ క్రితం డబల్ బెడ్రూం గృహాలు పొందిన పేదలకు ఇంతవరకు పట్టాలు దక్కకపోవడంతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో వాటిని మంజూరు చేయించారు. ఈ క్రమంలో ఆదివారం తన క్యాంపులి కార్యాలయంలో మంత్రి పొంగులేటి 18 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపి.. ఆనందం వ్యక్తం చేశారు

# వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

-జాప్యం లేకుండా చర్యలు చేపడతాం
-మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నేలకొండపల్లి,కూసుమంచి మండలాల్లో 201మందికి రూ. 84. 53లక్షల మేరకు లబ్ధి పొందారు. కూసుమంచి పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ. 38. 33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ. 46. 20లక్షలు మొత్తం రూ. 84. 53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా డబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. విపక్షానిది అవివేకం కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా యర్రబెల్లి గంగాధర్ ఎన్నిక



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండలానికి చెందిన ఎర్రబెల్లి గంగాధర్ ని నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఎర్రవెల్లి గంగాధర్ మాట్లాడుతూ బీసీ యువజన సంఘం లో గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తూ అనేక పోరాటాలలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా పోరాటాలను గుర్తించి బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం పోరాటం చేస్తానని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా ఉద్యమాన్ని కొనసాగిస్తానని ఆయన అన్నారు అలాగే నా నియమకానికి కృషి చేసిన తిరుమలగిరి అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆగస్టు 5న చలో కలెక్టరేట్ ముట్టడి

-తలకొప్పుల రవి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఆగస్టు 5న తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని యస్ సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చింది. సమితి అధ్యక్షుడు తలకొప్పుల రవి మాట్లాడుతు,మాలలందరూ ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నుండి అధిక సంఖ్యలో పాల్గొని, తమ మద్దతును తెలియజేయాలని కోరారు, యస్ సి వర్గీకరణ అనేది మాలల హక్కులకు వ్యతిరేకం. మాలల హక్కుల కోసం చేస్తున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ముట్టడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి మా డిమాండ్లను స్పష్టంగా తెలియజేయవచ్చు, అని రవి వివరించారు. ఆగస్టు 5న ఉదయం 10 గంటల నుండి అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఈ ముట్టడి కార్యక్రమం నిర్వహించబడుతుంది. మాల కమ్యూనిటీ సభ్యులు తమ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. జై భీమ్, జై మాల, జై తెలంగాణ” అంటూ రవి తన సందేశాన్ని ముగించారు.

# స్నేహితుల దినోత్సవం వేళ ఆత్మీయ కలయిక



**మోత్కూరు తరంగాలు**
స్నేహితుల దినోత్సవం వేళ సుమారు 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో స్నేహితులంతా ఒక్కచోట కలుసుకున్నారు. దీంతో ఆస్నేహితుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. మోత్కూరు ఉన్నత పాఠశాల 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ 150 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ఎల్ఎన్ గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కట్టెకోల మహేష్ లో లక్ష్మీ నారాయణ, పసునూరి సురేష్. బీసు శేఖర్, అన్నెపు రవి, చామల భీంరెడ్డి, గనగాని నాగరాజు, తేరేటిపల్లిసందీప్, ఆది లావణ్య, బత్తిని నాగరాణి, పన్నాల మహేశ్వరి, సబిత, రేగోటి భాగ్య, లోడె రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మాక్షి దేవి అమ్మ వారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కుటుంబ సమేతంగా హన్మకొండ లోని చారిత్రాత్మకమైన స్వయంభూ లింగం దక్షిణ కాశి గా పేరు గాంచిన సిద్దేశ్వర స్వామి,12వ శతాబ్ది కీ చెందిన శ్రీ పద్మాక్షి దేవి,శ్రీ భద్రకాళి అమ్మ ని ఆదివారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి అర్చకులు స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆ స్వామి అమ్మ వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

## పాత్రికేయుడు కీ ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆర్థిక సాయం.



**ఎటపాక: తరంగాలు**

మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన పాత్రికేయులు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు తండ్రి ఏ సుపాక సత్యం గురువారం స్వర్గస్తులైనారు. సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు మిత్రుడు రాచురి చంద్ర శేఖర్ ద్వారా విషయం తెలుసుకొని ,ఆయన స్థితి గతులు తెలుసుకొని ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆదివారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం జరిగింది.నిరుపేద కుటుంబానికి చెందిన ఏసుపాక రాంబాబు కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్ భరోసా ఇవ్వడం జరిగింది. ఆయన కు సూర్య రిపోర్టర్ ఏసుపాక రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక పేదలకే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలి

**-వివక్ష పాటిస్తే ప్రతిఘటిస్తాం**
**-హనుమకొండ ఎమ్మెల్యే హామీ నిలబెట్టుకోవాలి**
**-దీక్షలను ప్రారంభించిన కెవిపిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హనుమకొండ లోని బాలసముద్రం సర్వే నెంబర్ 1066లో గత 40 ఏళ్లుగా నివాసముంటున్న స్థానిక పేదలకే అక్కడ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే మంజూరు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం బాలసముద్రం లోని హనుమకొండ తహసిల్దార్ కార్యాలయం ఎదుట గత 5 రోజులుగా అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్ పేదలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.ఈ దీక్షలకు కెవిపిఎస్ జిల్లా నాయకత్వంతో కలిసి సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తూ పాల్గొన్న పేదలకు పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు .లఅనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా పాములు తేళ్లతో సావాసం చేశారని ఎండ వాన చలిలో అక్కడే జీవించారని చెప్పారు 1066 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని నాటి మంత్రి హైగ్రివాచారి ఆక్రమించుకుంటే ఆనాడు సీపీఎం నాయకుడు జి రాములు సారథ్యంలో భౌతిక పోరాటం న్యాయపోరాటం నిర్వహించి ఆ భూమిని ప్రభుత్వ పరం చేశారని గుర్తు చేశారు. అట్టి భూమిలో 40ఏండ్లుగా నివాసముంటున్న దళిత గిరిజన పేదలను పలు సందర్భాల్లో అధికారులు అనేక సర్వేలు చేసి అక్కడే పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన వాగ్దానాలను ఆయన గుర్తు చేశారు.12 మంది వీఆర్వోలు ఐదుగురు ఆర్ ఐ లు తహశిల్దార్ లు సర్వేలు నిర్వహించి 594 మంది కుటుంబాలు స్థానిక నివాసం ఉంటున్నట్లు పలు సందర్భాల్లో పేర్కొన్నారని చెప్పారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ గత ముఖ్యమంత్రి కేసీఆర్ అక్కడి పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడుతామని గుడిసె లేని నగరంగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దామని చెప్పి పదేళ్ల గడిచిన ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ కేటాయించలేదన్నారు ప్రజా పాలన పేరిట ఎనిమిది నెలల కిందట ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతిని ప్రశ్నించింది, కానీ ఆ డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన నిరుపేదలకు కేటాయింపు చేయడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు అక్కడి స్థలంలో నిర్మించబడిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వేరే ప్రాంతాల వారికి ఇవ్వటం కోసం కుట్రలు జరుగుతున్నాయని అలాంటి వివక్ష పాటిస్తే ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎన్నికలకు ముందు అక్కడ అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని చెప్పాడని కానీ ఆయన ప్రస్తుతం మీరంతా ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నారా? అని ప్రశ్నిస్తున్నాడని తమ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు తమకు ఇవ్వకుండా ఎవరికి ఇస్తారని తమకు మాత్రమే 40 ఏళ్లుగా ఆ భూమిపై హక్కులు ఉన్నాయని చెప్పారు కేవలం 120 మందిని గుర్తించి 594మందిని అనర్హులుగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు . అక్కడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .2022 నాటికే పూరి గుడిసె లేని దేశంగా మారుస్తానని మోడీ చెప్పిన వాగ్దానం నీటి మూటగా మారిందన్నారు ప్రతి వ్యక్తి ఆత్మగౌరవంతో తలెత్తుకొని బ్రతకడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 21 పొందుపరచబడిందని చెప్పారు పేదల ప్రాథమిక అవసరాలను పాలకవర్గాలు గుర్తించకపోవడం వల్లే నీడ కోసం పేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని చెప్పారు . ప్రభుత్వం చేయాల్సిన పనులను ప్రజలే తమ నీడ కోసం ఉద్యమిస్తున్నారని చెప్పారు బాలసముద్రం 1066 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానిక పేదలకే తక్షణమే ఇండ్లు మంజూరు చేసి వారందరికీ తమ సొంత గూటికి చేరుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని హనుమకొండ ఎమ్మెల్యే తక్షణమే చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తోట పవన్ తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు ఆస్ట్రేలియాలో ఉన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో వీడియో కాలో లో మాట్లాడించి నెల రోజుల్లో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పడంతో దీక్షలను విరమించారు ఎమ్మెల్యే స్వదేశాకి రావటంతో నే కాలనీ వాసులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో దీక్షలను విరమించారు .కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి సాంబయ్య,మంద సంపత్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ గడ్డం అశోక్,గిరిజన సంఘం జిల్లా నాయకులు భాను నాయక్,రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి,సీఐటీయూ నాయకులు మంద మల్లేశం,స్థానిక నాయకులు ఎర్ర చంద్రమౌళి కొయ్యడ కృష్ణ ,సవురం రఘు ఓరుగంటి స్వామి దరిగి రమేష్ మామిడి సుధాకర్ గద్దెపాటి లవ్ కుమార్ సాయి కుమార్,శ్రీనివాస్, సరోజన శిల్పా సమ్మక్క రూప రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన





## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట**

వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అన్నారం రామరాజు తండ్రి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి పెంటయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రాసూరి అయ్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం చెన్నారాం గ్రామానికి అమ్మరాజు కొమ్మాలు విద్యుత్ షాక్ తో మరణించడంతో ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అదే గ్రామానికి చెందిన మందా సారంగపాణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేషారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మండలం మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, శ్రీపాద సతీష్,మాజీ ఎంపీటీసీ బర్ల బాబు, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, యూత్ నాయకులు బర్ల సతీష్ , నాంపల్లి యాదగిరి దాడి రాజు మధుకర్, రాజు, రామ్మూర్తి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**-బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ నిర్మల ఉమాకాంత్**

**బాలానగర్ తరంగాలు**



ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మక తీర్పని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ నిర్మల ఉమాకాంత్ పేర్కొన్నారు. మాదిగ -మాదిగ ఉప కులాల 60 సంవత్సరాల కల నెరవేరిందని, ఏబీసీడీ వర్గీకరణతో మాదిగలకే కాకుండా ఉప కులాలందరికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గత 31 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న సుదీర్ఘ పోరాటానికి తెర పడినట్లు అయిందని పేర్కొన్నారు. గతంలోని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో శాసన సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వనికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. దుష్ట శక్తుల కుట్రలను తలదన్నే రీతిలో భారతదేశ సర్వో న్యాయ స్థానం తమ తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పించిందన్నారు. గతంలో తాము కూడా ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ఎన్నో పోరాటాలు చేసామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక తీర్పులో ప్రధాన భూమిక పోషించిన మందకృష్ణ మాదిగ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాదిగల విజయోత్సవ మహాసభ కి పదివేల విరాళం అందజేత.

**ఆగస్ట్ 4 బిచ్కుంద తరంగాలు**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగల విజయోత్సవ మహాసభకు తన వంతు సహకారంగా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన అస్పత్వార్ అశోక్ సెట్ భోజన వసతికి గాను 10,000 రూపాయలు అందించారు ఈ సందర్భంగా అశోక్ సెట్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే అన్ని రకాల స్వచ్ఛంద సేవ సంస్థ కార్యక్రమాలకు మాణిక్ రావ్ సేవ ట్రస్ట్ ద్వారా అన్ని రకాల స్వచ్ఛంద సేవ కార్యక్రమాలకు సదా సర్వదా సిద్ధంగా ఉంటామని యువత మంచి మార్గంలో నడుస్తూ సమాజ సేవలో భాగం కావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆస్పత్వార్ అశోక్ సెట్ తో పాటు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు

**అచ్చంపేట తరంగాలు**



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో ఫ్రెండ్ షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. .విద్యార్థిని, విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్ షిప్ బాండ్ లను చేతులకు కట్టుకొని సంబరాలు, ఆనందోత్సవాలలో ఒకరు కొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీధర్-శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# బిజినెస్

## యాక్షన్ ఆఫర్లతో వస్తున్న అమెజాన్ ఫ్రీడమ్ సేల్.. ఎప్పుడో తెలుసా!




ఆషాఢ మాసం వచ్చిందంటే డిస్కౌంట్‌ల ప్రవాహం కొనసాగుతుంటుంది. బట్టల దుకాణాల నుండి నగల దుకాణాల వరకు డిస్కౌంట్లు ప్రతిచోటా ఉన్నాయి. దీంతో దుకాణాల వద్ద జనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఈ మాసం ప్రారంభం కావడంతో పలు దుకాణాలు డిస్కౌంట్లను అందిస్తున్నాయి. ఇది పక్కన పెడితే, అమెజాన్ ఆగస్ట్ ఫ్రీడమ్ సేల్ ఆగస్టు 6వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆషాఢ మాసం డిస్కౌంట్, అమెజాన్ ఫ్రీడమ్ సేల్ కలిసి రావడంతో తక్కువ ధరలకు ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ప్రజలకు ఇది గొప్ప అవకాశం.

**అమెజాన్ ఫ్రీడమ్ సేల్:**

భారతదేశంలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటారు. దీనిని పురస్కరించుకుని, ప్రతి సంవత్సరం ఆగస్టులో అమెజాన్ ఫ్రీడమ్ సేల్‌ను ప్రకటిస్తుంది. వివిధ ఉత్పత్తులు తక్కువ ధరలలో, గొప్ప తగ్గింపులతో లభిస్తాయి. కొద్ది రోజుల క్రితం అమెజాన్ ప్రైమ్ డే సేల్ జరిగింది. ఐఫోన్‌ల నుంచి గృహోపకరణాల వరకు అన్నీ సరసమైన ధరలకు విక్రయించబడ్డాయి. ఐఫోన్‌తో సహా ప్రముఖ మొబైల్ ఫోన్‌లు అద్భుతమైన ఆఫర్‌లతో విక్రయాలు కొనసాగాయి. అమెజాన్ ప్రైమ్ డే సేల్ ముగిసిన కొద్ది రోజులకే అమెజాన్ తన ఫ్రీడమ్ సేల్‌ను ప్రకటించింది

**-అమెజాన్ ఫ్రీడమ్ సేల్ ఎప్పుడు?**

అమెజాన్ ఫ్రీడమ్ సేల్ ఆగస్టు 6వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. కానీ దాని మొబైల్ యాప్, ప్లాట్‌ఫారమ్‌లలో అమెజాన్ ఫ్రీడమ్ సేల్ 2024లో భారీ ఆఫర్లు ప్రకటించనుంది. ఈ అమెజాన్ ఫ్రీడమ్ సేల్‌లో అమెజాన్ ప్రముఖ కంపెనీల నుండి గృహోపకరణాల వరకు మొబైల్ ఫోన్‌లను గొప్ప ఆఫర్‌లతో విక్రయించబోతోంది.

## మార్కెట్‌లో తక్కువ ధరలోనే క్యూటెస్ట్ ఈవీ స్కూటర్ లాంచ్.. ఫీచర్లు ఏంటంటే..?



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు సామాన్యులు ఈవీలను ఆశ్రయిస్తుంటే, ప్రభుత్వాలు కూడా కాలుష్యం నుంచి రక్షణకు ఈవీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు చాలా కంపెనీలు మార్కెట్‌లో ఈవీ వాహనాలను లాంచ్ చేస్తున్నాయి. మధ్యతరగతి ప్రజలనే టార్గెట్ చేస్తూ స్టార్టప్ ఈవీ కంపెనీలు సూపర్ ఫీచర్లతో తక్కువ ధరలోనే ఈవీలనను అందుబాటులోకి తెస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ గోదావరి ఎలక్ట్రిక్ మోటర్స్ ఫ్యామిలీ ఈ-స్కూటర్‌కు సంబంధించిన కొత్త వేరియంట్ అయిన ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. కేవలం రూ.99,999 ఎక్స్-షోరూమ్ ధరతో రిలీజ్ చేసిన ఈ స్కూటర్ కచ్చితంగా మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకుంటుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ గోదావరి ఎలక్ట్రిక్ మోటర్స్‌కు సంబంధించి రెండో మోడల్ అని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ మోడల్ స్కూటర్‌ను మొదటి సారిగా భారత్ గ్లోబల్ మొబిలిటీ ఎక్స్పో 2024 లో ఆవిష్కరించార. ఈ స్కూటర్‌లో 28 లీటర్ల స్టోరేజ్ స్పేస్తో పాటు 2.36 కేడబ్ల్యూ బ్యాటరీతో 110 కిమీ పరిధిని అందిస్తుంది. ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ స్కూటర్ కస్టమర్ల ఫీడ్ బ్యాక్ ఆధారంగా రిలీజ్ చేశామని గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈఓ హైదర్ ఖాన్ తెలిపారు. ఈ స్కూటర్ రైడర్లకు అత్యుత్తమ సౌకర్యాన్ని అందిస్తుందని వివరిస్తున్నారు. ఈ స్కూటర్‌ను భారతదేశ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. భారతదేశంలో ఇబ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ స్కూటర్‌కు సంబంధించిన ప్రీ ఆర్డర్లు తీసుకుంటున్నామని వివరించారు. ముఖ్యంగా గోదావరి ఎలక్ట్రిక్ మోటర్స్ కంపెనీ తన డీలర్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ప్రణాళికలను రచిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 74 డీలర్షిప్లను 100 డీలర్లకు పెంచాలని యోచిస్తోంది. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రస్తుతం ఇబ్లూ ఎఫ్ఈఓ (ఈ2డబ్ల్యూ), ఇబ్లూ రోజ్ (ఈ3డబ్ల్యూ- ఎల్5ఎం), ఇబ్లూ స్పిన్, ఇబ్లూ థ్రిల్ వంటి ఈ-సైకిళ్లతో సహా అనేక రకాల ఎలక్ట్రిక్ వాహనాలను అమ్మకాలు సాగిస్తుంది.

## సఫారీ, హారియర్ కార్లపై టాటా మోటార్స్ డిస్కౌంట్లు.. రూ.1.65 లక్షల వరకూ ఆఫర్లు..!



దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన కార్ల సేల్స్ పెంచుకోవడంపై దృష్టిని కేంద్రీకరించింది. అందులో భాగంగా పాపులర్ ఎస్‌యూవీ కార్లు టాటా సఫారీ టాటా హారియర్ పై ఆకర్షణీయ ఆఫర్లు అందిస్తోంది. ఇటీవలే న్యూ-ఏజ్ టాటా సఫారీని ఆవిష్కరించింది. ఈ డిస్కౌంట్లు ఈ నెలాఖరు వరకూ అందుబాటులో ఉంటాయని తెలిపింది. టాటా సఫారీ పై గరిష్టంగా రూ.1.65 లక్షల వరకూ డిస్కౌంట్ ప్రకటించింది టాటా మోటార్స్ . టాటా హారియర్ మీద రూ.1.45 లక్షల వరకూ డిస్కౌంట్లు ఆఫర్ చేసింది. ఈ డిస్కౌంట్లలో వేరియంట్ల వారీగా తేడాలు ఉంటాయి. టాటా సఫారీ టాటా హారియర్ కార్ల ధరలు రూ.16.19 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.14.99 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతున్నాయి.రెండు కార్లు (టాటా సఫారీ, టాటా హారియర్) 2.0 లీటర్ల క్రైర్యోటిక్ టర్బో చార్జ్ డీజిల్ ఇంజిన్ విత్ 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా టార్క్ కన్వర్టర్ యూనిట్ తో వస్తున్నాయి. ఈ ఇంజిన్ గరిష్టంగా 168 బీహెచ్పీ విద్యుత్, 350 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. రెండు కార్ల క్యాబిన్లు, ఇంటీరియర్, ఎక్స్ టీరియర్ డిజైన్లు ఒకేలా ఉంటాయి. ఇక ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్‌యూవీ కూపే కారు టాటా కర్వ్, టాటా కర్వ్.ఈవీ కార్లను ఈ నెల ఏడో తేదీన ఆవిష్కరించనున్నది. టాటా కర్వ్ కారు లగ్జరీ కార్ల సెగ్మెంట్లోకి వస్తుందని భావిస్తున్నారు.

## వాండర్సే 'సిక్సర్'.. రెండో వన్డేలో టీమిండియా ఓటమి



పొట్టి సిరీస్‌లో శ్రీలంకను అల్లాడించిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోతోంది. తొలి వన్డేను అనూహ్యంగా టైతో ముగించిన టీమిండియా రెండో వన్డేలో స్పిన్ ఉచ్చులో విలవిలాడింది. కెప్టెన్ రోహిత్ శర్మ(62) మెరుపు ఆరంభమిచ్చినా.. లంక లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్స్(6/33) ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ప్రేమదాస స్టేడియంలో భారత టాపార్డర్, మిడిలార్డర్‌ను డగౌట్‌కు పంపి లంకను గెలుపు వాకిట నిలిపాడు. అయితే.. అక్షర్ పటేల్(44), వాషింగ్టన్ సుందర్(15)లు మొండిగా పోరాడి ఆశలు రేపారు. కానీ, గత మ్యాచ్‌లో ఆఖరి రెండు వికెట్లు తీసిన లంక సారథి చరిత అలసంక(3/20) టెయిలెండర్ల పని పట్టాడు. దాంతో, ఆతిథ్య జట్టు 32 పరుగులతో గెలుపొంది మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.వన్డే సిరీస్‌లో బోణీ కొట్టేందుకు సిద్ధమైన భారత్ రెండో వన్డేలో లంకను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన మోస్తరు ఛేదనలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ(62) దూకుడుగా ఆడాడు. లంక బౌలర్లను ఉతికేస్తూ వరుసగా రెండో ఫిఫ్టీతో గర్జించాడు.కమిందు మెండిస్ వేసిన 10వ ఓవర్ నాలుగో బంతిని సిక్సర్‌గా మలిచిన రోహిత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో, పవర్ ప్లేలో టీమిండియా పవర్ ప్లేలో 76 పరుగులు చేసింది. ఆ దశలో రోహిత్ సేన ఆడుతూ పాడుతూ గెలుస్తుందని అభిమానులంతా అనుకున్నారు. కానీ, ఒకే ఒక్కడు మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.తొలి ఆరు వికెట్లు గాయపడిన హసరంగ స్థానంలో అవకాశం దక్కించుకున్న లెగ్ స్పిన్నర్ జెఫ్రే వాండర్స్(6/33) తొలి ఆరు వికెట్లు పడగొట్టి భారత్‌కు బిగ్ షాకిచ్చాడు. అతడి విజృంభణతో ఒకదశలో 97/0తో పటిష్ట స్థితిలో ఉన్న భారత్ ఒక్కసారిగా పడిపోయింది. హసరంగ స్థానంలో వచ్చిన వాండర్సే 50 పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు తీసి టీమిండియాను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టాడు. తొలుత రోహిత్ వికెట్ తీసిన వాండర్సే.. ఆ తర్వాత వరుస పెట్టి శుభ్‌మన్ గిల్(35), శివం దూబే(0), విరాట్ కోహ్లీ(14), శ్రేయస్ అయ్యర్(7), కేఎల్ రాహుల్(0)లను ఔట్ చేశాడు.

# స్పోర్ట్స్

## లక్ష్యసేన్‌కు ఊహించని ఓటమి.. ఇక కాంస్యంపైనే ఆశలన్నీ

పారిస్ ఒలింపిక్స్‌లో సంచలన ఆటతో దూసుకెళ్తున్న భారత షట్లర్ లక్ష్య సేన్ సెమీ ఫైనల్లో కంగుతిన్నాడు. రెండో ర్యాంకర్, డెన్మార్క్ ఆటగాడు విక్టర్ అక్సెల్సెన్ చేతిలో అనూహ్యంగా పరాజయం పాలయ్యాడు. దాంతో, విశ్వ క్రీడల్లో తొలి ఫైనల్ ఆడాలనుకున్న లక్ష్య సేన్ కల చెదిరింది.అయితే.. భారత స్టార్‌కు పతకం గెలిచేందుకు మరో అవకాశం ఉంది. రెండో సెమీఫైనల్ మ్యాచ్ విజేతతో కాంస్య పతకం కోసం లక్ష్య సేన్ తలపడనున్నాడు. క్వార్టర్స్‌లో చైనీస్ తైపీ షట్లర్ చో టీన్ చెన్(%జష్త్రశీబ ుఱవఅ జష్త్రవఅ%) ఆటగాడికి షాకిచ్చిన లక్ష్య సేన్ తొలిసారి సెమీస్‌లో అడుగుపెట్టాడు. పురుషుల సింగిల్స్‌లో ఈ ఘనత సాధించిన మొదటి షట్లర్‌గా రికార్డు నెలకొల్పాడు.



## భారత షూటర్లకు భంగపాటు.. ఏ ఒక్కరూ ఫైనల్ చేరలే..!



ఒలింపిక్స్ తొమ్మిదో రోజు భారత షూటర్లు నిరాశపరిచారు. మను భాకర్ స్ఫూర్తితో పతకాలు కొల్లగొడతారనుకుంటే గురి పెట్టలేక వెనుదిరిగారు. ఆదివారం జరిగిన 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో విజయ్‌వీర్ సిద్దూ అనిష్ భన్వల లు ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు.మహిళల స్కీట్ విభాగంలో మహేశ్వరి చౌహన్ రైజా ధిల్లాన్ లు సైతం పేలవ ప్రదర్శన కనబరిచారు. ఆదివారం నిర్వహించిన 25 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ పోటీల్లో విజయ్‌వీర్ 9వ స్థానంలో నిలవగా, అనిష్ 12వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. విశ్వ క్రీడల్లో పతకం వేటలో 22 ఏండ్ల విజయ్‌వీర్ తృటిలో ఫైనల్ చాన్స్ మిస్ అయ్యాడు. 583-26 పాయింట్లు సాధించి 9వ స్థానానికి పరిమితయ్యాడు. ఇక ఎన్నో అంచనాలతో ఒలింపిక్స్‌కు వచ్చిన అనిష్‌కు భంగపాటు తప్పలేదు. తొలి దశ తర్వాత ఏడో స్థానంలో నిలిచిన అనిష్.. రెండో దశలో 93 పాయింట్లు సాధించి.. చివరకు 13వ స్థానంతో ఉసూరుమనిపించాడు. ఆసియా క్రీడల్లో కాంస్యంతో మెరిసిన మహేశ్వరి 14వ ర్యాంక్‌కే పరిమితమైంది. ధిల్లాన్ అయితే ఏకంగా 23వ ర్యాంక్‌తో తీవ్రంగా నిరాశపరిచింది.

MOVIES TIME

సోమవారం 05, ఆగష్టు 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# విజయ్ దళపతి 69లో ప్రేమలు హీరోయిన్..!

క్రేజీ వార్త.. విజయ్ దళపతి 69లో ప్రేమలు హీరోయిన్..!కాగా ఈ మూవీలో ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుందన్న న్యూస్ హాట్ టాపిక్‌గా మారింది. సినిమాలో ముఖ్యమైన పాత్ర కోసం మమితా బైజును సంప్రదించాడట వినోద్. మరి క్రేజీ వార్తపై మేకర్స్ ఏదైనా అధికారిక ప్రకటన జారీ చేస్తారా..? అనేది చూడాల్సి ఉంది. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. పాపులర్ ప్రొడక్షన్ హౌజ్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుంది. విజయ్ పొలిటికల్ కెరీర్‌పై దృష్టిసారించనున్న నేపథ్యంలో ఇదే చివరి సినిమా కానుందని ఇప్పటికే న్యూస్ తెరపైకి వచ్చింది. విజయ్ పొలిటికల్ కెరీర్ ప్లాన్‌కు కలిసొచ్చేలా కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచేపోయేలా ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారట. ఇక విజయ్ పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో నటిస్తోన్న The GOATలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# దేవర మెలోడీ ట్రాక్..
# తారక్, జాన్వీకపూర్ సాంగ్ లాంచ్ టైం ఫిక్స్

తెలుగు ప్రేక్షకులతోపాటు గ్లోబర్‌వైడ్‌గా ఉన్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దేవర టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఒకటైన ఈ చిత్రంలో టైటిల్‌లో రోల్‌లో నటిస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవర రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. పార్టు 1 సెప్టెంబర్27 న గ్రాండ్‌గా విడుదల కానుంది.దేవర నుంచి ఇప్పటికే అనిరుధ్ రవిచందర్ కంపోజిషన్‌లో లాంచ్ చేసిన ఫియర్ సాంగ్ తోపాటు గ్లింప్స్ నెట్టింట మిలియన్లకుపైగా వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. మ్యూజిక్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెలోడీ ట్రాక్ లుక్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతుండగా.. ఈ పాటను రేపు సాయంత్రం 5:04 గంటలకు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. తారక్, జాన్వీ అభిమానులకు విజువల్ ట్రీట్‌లా సాంగ్ ఉండబోతున్నట్టు ఈ లుక్ చెప్పకనే చెబుతోంది. శంషాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్‌లో జాన్వీకపూర్, తారక్, ఇతర ఆర్టిస్టులపై వచ్చే భారీ సాంగ్‌ను కొరటాల శివ అండ్ టీం షూట్ చేస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త తెరపైకి వచ్చిందని తెలిసిందే. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు



# అవార్డులు తీసుకోవాలనే కోరిక మెల్లి మెల్లిగా తగ్గిపోతుంది

69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్-2024 వేడుక శనివారం రాత్రి హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగిన విషయం తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ ఇండస్ట్రీల నుంచి పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. అయితే తెలుగులో బలగంతో పాటు నాని నటించిన దసరా, హాయ్ నాన్న సినిమాలు సత్తా చాటాయి. ఈ వేడుకలో 'దసరా' చిత్రానికి గాను ఉత్తమ నటుడిగా నాని అవార్డు అందుకున్నారు. అయితే ఈ అవార్డు అందుకున్న అనంతరం నాని అవార్డులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో అవార్డుల కార్యక్రమాల్లో పాల్గొన్నానని.. అప్పుడు తనకు కూడా అవార్డు అందుకోవాలని బలంగా అనిపించేది. కానీ ఇప్పుడు ఆ కోరిక మెల్లి మెల్లిగా తగ్గుతూ వస్తుంది. అవార్డుల విషయంలో ఇప్పుడు ఆ కోరిక లేదు. కానీ ఇప్పుడున్న నా కోరిక ఏంటి అంటే నా దర్శకులు, నా టెక్నీషియన్లు, నా నిర్మాతలు, నా సినిమాలో నటించే నటులు, ఇలా నా సినిమాలో పనిచేసే వాళ్లందరూ అవార్డులు తీసుకుంటుంటే నేను అక్కడ కుర్చోని చూడాలని ఉంది. ఆ కోరిక తీరాలని గట్టిగా ఉంది. నేను నిజంగా ఈ అవార్డు తీసుకోవడానికి ఇక్కడికి రాలేదు. దసరా సినిమాకు శ్రీకాంత్, హాయ్ నాన్న సినిమాకు శౌర్యువ్ దర్శకులుగా అవార్డులు అందుకుంటుంటే చూద్దామని ఇక్కడకు వచ్చాను. కానీ వాళ్ళిద్దరికి నేను అవార్డును ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. కొత్త టాలెంటెడ్ ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ ప్రయాణంలో నేనూ భాగమైతే అది నాకెంతో ఆనందాన్నిస్తుంది. మీ తొలి అడుగులో నేనొక ఇటుకగా మారితే అదే నాకు పెద్ద అవార్డు. అది చాలు నాకు. 2023 నాకెంతో ప్రత్యేకమైనది. థ్యాంక్యూ సో మచ్ అంటూ నాని చెప్పుకోచ్చారు.

# నేను ఆ హీరోయిన్స్‌లా ఉండాలనుకోనూ..

## క్రేజీ కామెంట్స్ చేసిన తాప్సీ పన్ను



సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్స్ లో తాప్సీ పన్ను ఒకరు. టాలీవుడ్ సినిమాతో పరిచయమైన ఈ ముద్దుగుమ్మ తన అందంతో కట్టిపడేసింది. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఝుమ్మంది నాదం సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది తాప్సీ పన్ను. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన తాప్సీ పన్ను 2010లో తెలుగు చిత్రసీమలో నటిగా అరంగేట్రం చేసింది. తరువాత 2011లో, వెట్రిమారన్ దర్శకత్వంలో ధనుష్ నటించిన ఆడుకలం చిత్రంతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది.. ఆ తర్వాత తాప్సీ తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో నటించింది. ఈ బ్యూటీ 2013లో వరుణ్ ధావన్ చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టింది.వస్తాడు నా రాజు, మిస్టర్ పర్‌ఫెక్ట్, సాహసం,ఆనందో బ్రహ్మ, మొగుడు లాంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. అలాగే తమిళ్‌లో కాంచన 2, వై రాజా వై, గేమ్ ఓవర్ సహా తమిళ చిత్రాల్లో నటించాడు. ఆ తర్వాత తాప్సీ బాలీవుడ్‌కి వెళ్లి మిషన్ మంగళ్, చాంత్ కి ఆంక్, తప్పట్, హసీన్ దిల్రూబా వంటి చిత్రాలకు మంచి అంచనాలు వచ్చాయి. ముఖ్యంగా క్రికెటర్ మిథాలీ రాజ్ బయోపిక్ అయిన సబాష్ మిథులో మిథాలీ రాజ్ పాత్రలో నటించి మంచి పేరు తెచ్చుకుంది. రెగ్యులర్ హీరోయిన్ అయిన తాప్సీ బేబీ, పింక్, ది ఘాజీ ఎటాక్, బద్లా, మిషన్ మంగళ్, తప్పడ్, హసీనా దిల్రూబా, రష్మీ రాకెట్ చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక నటిగా నిరూపించుకుంది. హిందీలో హీరోయిన్ సెంట్రిక్ సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూ వస్తున్న తాప్సీ పన్ను ఇప్పుడు కమర్షియల్ సినిమాల్లోనూ నటిస్తోంది. ఆమె ఇటీవల షారుఖ్‌తో కలిసి 'డంకి', అక్షయ్ కుమార్‌తో 'ఖేల్ ఖేల్ మైన్' ఆగస్టు 15న విడుదల కానుంది. నటి తాప్సీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "నేను మరొకరిలా జీవించాలని అనుకోను, నాలాగే జీవించాలనుకుంటున్నాను. బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే నటి కావాలని నేను కోరుకోవడం లేదు. నా జీవితంలో నేను ఎప్పుడూ అగ్రస్థానంలో ఉంటాను. నేను ఎవ్వరి సాయంతో నడవను, ఎందుకంటే నేను మాత్రమే నడుస్తున్నాను. నేను అగ్రస్థానంలో ఉంటాను అని చెప్పుకొచ్చింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**